మ్యాట్రీమోనిలో పరిచయం.. క్రిప్టోతో మోసం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): మ్యాట్రీమోని వెబ్‌సైట్‌లో పరిచయమై.. పెండ్లి చేసుకుందామని యువతి పేరుతో పరిచయమైన సైబర్‌చీటర్.. ఆ తరువాత క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెట్టాలంటూ సూచించి రూ. 22.59 లక్షలు దోచేశారు. నగరానికి చెందిన 34 ఏండ్ల బాధితుడికి మ్యాట్రీమోని సైట్‌లో ఒక యువతి పేరుతో ఏర్పడిన పరిచయం, ఆ తరువాత చాటింగ్, కాల్స్ చేసుకున్నారు. అయితే, క్రిప్టో యాప్ బాగుందని, ఇందులో పెట్టుబడి పెడితే మంచి లాభాలొస్తాయంటూ ఆ యువతి సూచించింది. దీంతో బాధితుడు ఆమె పంపించిన లింక్‌లను క్లిక్ చేసి.. అందులో దఫ దఫాలుగా రూ. 22,59,617 పెట్టుబడిగా పెట్టాడు. విత్ డ్రా చేసుకోవాలని ప్రయత్నిస్తుండగా.. రిస్క్ వెరిఫికేషన్ నడుస్తుందని, ఈ సమయంలో విత్ డ్రా చేసుకోవాలనే ప్రయత్నం చేస్తే అకౌంట్ ఫ్రీజ్ అవుతుందంటూ నమ్మించారు. ఆ తరువాత తిరిగి ప్రయత్నం చేయడంతో ఆ సైట్ పనిచేయలేదు.

దీంతో అదంతా మోసమని గుర్తించిన బాధితుడు సీసీఎస్ సైబర్‌క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆస్తి విషయంలో.. కుమారుడిని చంపిన తండ్రి

హయత్‌నగర్, ఫిబ్రవరి 28 : ఆస్తి విషయంలో కుమారుడిని తండ్రి హత్య చేశాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ జి.రామకృష్ణ, స్థానికుల కథనం ప్రకారం.. చౌటుప్పల్, దండు మల్కాపురం గ్రామానికి చెందిన కలగోని శ్రీనివాస్ గౌడ్ రెండో భార్యతో కలిసి అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, ద్వారకామయినగర్ కాలనీలో ఉంటున్నాడు. మొదటి భార్య కుమారుడు వినయ్‌కుమార్ గౌడ్(28) కారు డ్రైవర్. వినయ్‌కుమార్ గౌడ్.. భార్య ప్రవళిక, కూతురు రక్షితతో కలిసి మునగనూరులో ఉంటున్నాడు. శ్రీనివాస్‌గౌడ్‌కు దండు మల్కాపురంలో ఉన్న 30 గుంటల భూమిలో వెంచర్ చేసేందుకు ఇతరులతో ఒప్పందం చేసుకున్నాడు. అయితే, వచ్చిన డబ్బులో నుంచి ఇంటి నిర్మాణం కోసం తనకు కొంత ఇవ్వాలని వినయ్‌కుమార్ తన తండ్రి శ్రీనివాస్ గౌడ్‌ను అడిగాడు. ఈ విషయంలో కొంత కాలంగా తండ్రి, కుమారుడి మధ్య గొడవలు జరుగుతున్నాయి. వినయ్‌కుమార్ గౌడ్ మంగళవారం రాత్రి కూడా తండ్రి ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగాడు. దీంతో కోపోద్రిక్తుడైన తండ్రి శ్రీనివాస్‌గౌడ్ పారతో వినయ్ కుమార్ గౌడ్ తలపై బలంగా కొట్టాడు. ఈ దాడిలో వినయ్ కుమార్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే హయత్‌నగర్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడు శ్రీనివాస్ గౌడ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

సోదరి మృతి తట్టుకోలేక ఆత్మహత్య

అబిడ్స్, ఫిబ్రవరి 28: సోదరి గుండెపోటుతో మృతి చెందడాన్ని తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రవికుమార్ కథనం ప్రకారం.. సీతారాంబాగ్‌కు చెందిన కేతన్ గైక్వాడ్ (32) కార్పెంటర్. నెల రోజుల కిందట ప్రసవం నిమిత్తం పుట్టింటికి వెళ్లిన భార్య కర్ణాటకలోని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. అతడు సీతారాంబాగ్‌లో తల్లి రమాబాయి వద్ద ఉంటున్నాడు. కాగా, నెలరోజుల కిందట అతడి సోదరి గౌతమి (36) గుండెపోటుతో మరణించడం తట్టుకోలేక నిత్యం మద్యం తాగుతున్నాడు. మంగళవారం రాత్రి అతడు తొమ్మిదిన్నర గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. మద్యం సేవించి టీవీ చూస్తూ గదిలో ఉండగా.. అతడి తల్లి తలుపులు దగ్గరకు వేసుకుని వరండాలో నిద్రకు ఉపక్రమించింది. బుధవారం తెల్లవారు జామున తల్లి నిద్ర నుంచి మేల్కొని చూడగా.. కేతన్ గైక్వాడ్ గది కిటికీ చువ్వలకు చున్నీతో ఉరేసుకుని మృతి చెందాడు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

డ్రగ్స్ కేసులో నిందితుల కోసం గాలింపు

పనిచేయని సీసీ కెమెరాలు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28: గచ్చిబౌలి రాడిసన్ బ్లూ డ్రగ్స్ పార్టీ కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో వ్యాపార, సినీ ప్రముఖుల ప్రమేయం ఉండటంతో పోలీసులు జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. రాడిసన్ బ్లూ హోటల్‌లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీలో మొత్తం 10 మంది పాల్గొన్నట్లు పోలీసులు కేసు నమోదు చేయగా.. ఇప్పటికి నలుగురిని అరెస్టు చేశారు. మిగిలిన వారి కోసం పోలీసు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. విచారణలో రాడిసన్ బ్లూ హోటల్‌లో గత కొన్ని రోజులుగా ప్రతి వారాంతంలో పార్టీలు జరిగేవని తెలిసింది. మరోవైపు దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు బస చేసే రాడిసన్ హోటల్‌లో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఫిబ్రవరి 25న గచ్చిబౌలి రాడిసన్ బ్లూ హోటల్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతున్నదని సమాచారం అందుకున్న పోలీసులు.. దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో డ్రగ్స్ వాడేందుకు ఉపయోగించిన సామగ్రిని పోలీసులు రాడిసన్ హోటల్‌లోని 1200, 1204 గదుల్లో నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్టీ నిర్వహించింది.. మంజీరా గ్రూప్ డైరెక్టర్, బీజేపీ నాయకుడు యోగానంద్ కుమారుడు గజ్జెల వివేకానంద్‌గా గుర్తించిన పోలీసులు అతడిని అరెస్టు చేశారు. మొత్తం 10 మంది కలిసి పార్టీ చేసుకోగా.. వివేకానంద్ ఇచ్చిన సమాచారంతో టాలీవుడ్ నిర్మాత కేదారి నాథ్, వ్యాపారవేత్త నిర్భయ్‌ని కూడా పోలీసులు అదేరోజు అదుపులోకి తీసుకుని.. ముగ్గురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ముగ్గురు కొకైన్ తీసుకున్నట్లు తేలడంతో.. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరికి కొకైన్ సరఫరా చేసిన హోటల్ మాజీ ఉద్యోగి సయ్యద్ అబ్బాస్ అలీ జాఫ్రీని మంగళవారం అరెస్టు చేశారు. కాగా, వీరితోపాటు పార్టీలో పాల్గొన్న టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిష్, నటి లిషీ గణేశా, యూట్యూబర్ శ్వేత, సందీప్, రఘుచరణ్, నీల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్శకుడు క్రిష్ విచారణకు వచ్చేందుకు రెండు రోజుల సమయం కోరినట్లు తెలిసింది. క్రిష్ మొదట శుక్రవారం విచారణకు వస్తానని చెప్పాడని, ప్రస్తుతం క్రిష్ ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని పోలీసులు చెబుతున్నారు. క్రిష్ ముంబైకి వెళ్లినట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఈ కేసులో మరో నిందితుడు రఘుచరణ్ మొదట తాను బెంగళూరులో ఉన్నానని, విచారణకు హాజరవుతానని పోలీసులకు తెలిపాడు. ప్రస్తుతం రఘుచరణ్ ఆచూకీ కూడా లభించడంలేదని తెలిసింది.

ఫేస్‌బుక్ నకిలీ ఖాతాలపై అప్రమత్తంగా ఉండండి

ఏసీబీ డీజీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): నేను సమస్యల్లో ఉన్నాను... అత్యవసరంగా డబ్బు పంపండి.. అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రొఫెషనల్స్ పేరుతో సోషల్‌మీడియాలో నకిలీ ఖాతాలు తెరిచి.. మోసాలు చేస్తున్న వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ సూచించారు. తన పేరుతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఖాతాలు తెరిచి.. అమాయకులను మోసం చేసేందుకు సైబర్‌నేరగాళ్లు ప్రయత్నించారని తెలిపారు. హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జాయింట్ సీపీ రంగనాథ్ వెంటనే సైబర్‌నేరగాళ్లను పట్టుకోవడానికి రాజస్థాన్‌కు ఒక బృందాన్ని పంపించి, నిందితుడిని అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. రాజస్థాన్‌కు వెళ్లి.. నిందితులను పట్టుకోవడం పోలీసులకు చాలా కష్టమైన పని అని, సైబర్‌నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సీవీ ఆనంద్ సూచించారు. అప్రమత్తంగా ఉంటేనే సైబర్‌నేరాలను అడ్డుకోగలమని, గతేడాది హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ సమ్మిట్‌లో 'ఈజీ మనీ – ఫ్రీ మనీ ఎక్కడ లేదు.. అంటూ ప్రముఖ తెలుగు సినీ డైరెక్టర్ రాజమౌళి చెప్పిన వీడియో సందేశాన్ని చూడాలంటూ ఆయన సూచించారు. అత్యాశకు పోవద్దని, గుర్తు తెలియని లింక్‌లు ఓపెన్ చేయకుండా, సైబర్‌నేరగాళ్లు చేసే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సీవీ ఆనంద్ సూచించారు.

కస్టమర్‌కు షాకిచ్చిన ఉబెర్ డ్రైవర్

రైడ్ బుక్ చేసిన తర్వాత.. చెప్పకుండా రద్దు

ఇచ్చిన పుస్తకాలు తిరిగి ఇవ్వాలంటే బూతులు

మాదాపూర్, ఫిబ్రవరి 28: ఓ కస్టమర్‌కు ఉబెర్ డ్రైవర్ షాకిచ్చాడు. ఈ ఘటన మంగళవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. బాధితుడి వివరాల ప్రకారం.. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉంటున్న వీరేశ్ తన కజిన్ సిస్టర్‌కు భోజనం, పుస్తకాలను ఉబెర్ డ్రైవర్ ద్వారా పంపాడు. లోకేషన్ చేరుకున్న తర్వాత తనకు ఫోన్ చేయమని డ్రైవర్ అభిలాష్‌కు సూచించగా.. అతడు సరేనని చెప్పాడు. ఆ తర్వాత కస్టమర్‌కు సమాచారం ఇవ్వకుండానే డ్రైవర్ రైడ్ రద్దు చేసుకొని వెళ్లిపోయాడు. బాధితుడు వెంటనే ఉబెర్ డ్రైవర్‌కు ఫోన్ చేయగా.. అతడు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. తిరిగి మరుసటి రోజు ఫోన్ చేయగా.. కస్టమర్‌తో దుర్భాషలాడుతూ.. పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టుకో.. అంటూ కాల్ కట్ చేశాడు. కేసు పెడుతాం.. అనవసరంగా విషయాన్ని పెద్దగా చేసుకోకు.. అని మెసేజ్ చేయగా.. దానికి డ్రైవర్ అభిలాష్ బూతులు తిడుతూ రికార్డ్ మెసేజ్ పంపించాడు. డ్రైవర్ పంపిన రికార్డు మెసేజ్‌తో పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టి.. న్యాయం కోరుతానని బాధితుడు వీరేశ్ తెలిపాడు. ఇదిలా ఉండగా.. మాదాపూర్ ఎస్‌హెచ్‌ఓ మల్లేశ్‌ను కేసు వివరాలను గురించి అడగగా.. బాధితుడి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పడం విశేషం.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★27/03 - 8 జ్యోతిర్లింగాలు, 4 ధామములు 13 రో॥; ★11/04 - కాశీ, నేపాల్, ముక్తినాథ్ 19 రో॥; ★29/04 - రామేశ్వరం – 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి, వైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య; ★11/05 - ఆదికైలాష్ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-311575

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★ఘటికేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

★ఎర్రచందనం వ్యవసాయ భూమి కొనుగోలు చేసి కోటీశ్వరులు అవ్వండి. ఎకరం, 1/2 ఎకరం, 1/4 ఎకరం ప్లాట్స్ కలవు. సంప్ర: 7989747927. NT-319979

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

CHANGE OF NAME

MANI RAMANA RAO KASTURY, W/o. Late Ramana Rao Kastury, R/o. SRT-525, Sanathnagar, Hyderabad-500026, T.S., before Marriage My Name was A LAKSHMI NAGAMANI.

WANTED

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319447-All

CHANGE OF NAME

★I, PEDDINTI KASI NAIDU, Residing at F.No. 504, DSR Azuri, Beeramguda, Hyderabad-502 032 have Changed My Minor Son's Name from LOHITHAKSH SAI MADAN SOWRYA PEDDINTI to LOHITHAKSH SOWRYA PEDDINTI vide Tran ID: 240228132718963176, Affidavit No: 37AA 679780, Dated 28th Feb., 2024. NT-311648

★I, RATANLAL VASTHIMAL JAIN, S/o. Vastimal Jain, R/o. SRT 547 Sanathnagar, Hyderabad have Changed My Name to RATANLAL JAIN for all purposes. NT-10283

★నేను పెద్దిరెడ్డి మంజులా దేవి, D/o. పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి S.S.C. ఇక నా పేరును పులుగు మంజుల, W/o. పులుగు వెంకట్ రెడ్డిగా మార్చుకుంటున్నాను. ఇంటి నెంబర్ 20-5/43, ఆదర్శ నగర్, ఉప్పల్. NT-319981

★I, VEERAGANDHAM JHANSI LAXMI, W/o. Raghavendra Rao Kalahasthi, R/o. H.No. 8-2-82/1, Sri Sai Enclave, Old Bowenpally, Secunderabad-500 011. I state that My Minor Daughter's Original Name is MADHURA KALAHASTHI (DOB: 14th March, 2014) have Changed My Minor Daughter's Name as MAHASHRREE KALAHASTHI. NT-319449

LOST

★I, KHURSHEED BEGUM, W/o. Late Yaseen Sharif, R/o. 8-7-198/A/R/6, Old Bowenpally, Near New Grammar School, Samtha Nagar Sec-bad, TS-500 011, while going to New Bowenpally Bus Stop from Old Bowenpally My premises on My Son in Law bike that time I Lost My Land Sale Deed No. 2654/1984. If found, pls. Contact me: 9573126407. NT-319980

★I, MUDINENI ANIL BABU, S/o. Sudhakar Mudineni, R/o. H.No. 1-114/A/1, Srinivasa Colony, Kondapur, Hyderabad, Telangana-500 084. I Lost My Passport bearing No. P0709629, while travelling from Kondapur to Gachibowli. If anybody found, pls. Cont: 9100098887. NT-311596

★I, MANKAR BHARATH, S/o. M.Durgappa, R/o. H.No. 4-7-156/9/15, Panduranga Nagar, Attapur, Rajendra Nagar (M), R.R. Dist.-500 048, T.S. I Lost My Original Passport bearing No. B0018514, while shifting the house. If anybody found, pls. Cont: 9908214512. NT-311089

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంబంధిత వర్గం... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌తో సంప్రదించండి...

4 లైన్లకు రూ. 400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ. 75/-

పూర్తి సమాచారాలకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #12-1-822, 17, 8 & 9, Krishnagunam, Rd. No. 10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

నల్గొండ, సూర్యాపేట : 9182777202 | అమీర్‌పేట్, మైత్రివనం : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L. : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | ఎల్.బి.నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మైనర్‌కు నిశ్చితార్థం.. అడ్డుకున్న అధికారులు

మేడ్చల్, ఫిబ్రవరి 28 : మైనర్‌కు వివాహ నిశ్చితార్థం కార్యక్రమం నిర్వహిస్తున్నరనే సమాచారం అందుకున్న చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, మేడ్చల్ పోలీసులు ఆ నిశ్చితార్థాన్ని అడ్డుకుని వారికి అవగాహన కల్పించారు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. రావల్‌కోల్ గ్రామానికి చెందిన దంపతుల కూతురు (15) 10వ తరగతి చదువుతోంది. ఆ బాలిక వివాహం జరపాలని భావించిన తల్లిదండ్రులు.. మూసాపేటకు చెందిన 25 ఏండ్ల యువకుడితో వివాహం నిశ్చయించారు. ఈ మేరకు గత ఆదివారం వివాహ పత్రిక రాసుకుని.. నిశ్చయ తాంబూలాలు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేయగా.. విషయం తెలుసుకున్న చైల్డ్ వెల్ఫేర్ అధికారులు పోలీసులతో కలిసి అడ్డుకున్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనార్థాలు వివరించి.. 18 ఏండ్లు నిండే వరకు పెళ్లి జరపబోమనే అండర్ టేకింగ్ పత్రాంపై తల్లిదండ్రులతో సంతకం చేయించుకున్నారు.

వ్యభిచార గృహంపై దాడి..

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 28: మారేడ్‌పల్లిలోని ఓ అపార్టుమెంట్‌లో నిర్వహిస్తున్న వ్యభిచారం గృహంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి, నిర్వాహకురాలితో పాటు, విటుడు, మహిళను అదుపులోకి తీసుకున్నారు. మారేడ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన ఎన్. కుమారి జీవనోపాధి కోసం నగరానికి వచ్చి.. మారేడ్‌పల్లిలోని ఇంద్రపురి రైల్వే కాలనీలో ఉన్న ఓ అపార్టుమెంట్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని ఉంటోంది. సులభంగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో కొంతకాలంగా తన ఇంటిని వ్యభిచార గృహంగా మార్చింది. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం రాత్రి ఆ ఇంటిపై దాడిచేసి, నిర్వాహకురాలితో పాటు విటుడిని, ఓ మహిళను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం మారేడ్‌పల్లి పోలీసులకు అప్పగించారు.

వేదనతో ఆత్మహత్య.. అది చూసి అమ్మ..

శ్రీధర్ గౌడ్ (ఫైల్)

విజయ(ఫైల్)

మల్కాజిగిరి, ఫిబ్రవరి 28: కుటుంబ సమస్యలతో ఓ ఆత్యహత్య చేసుకున్నాడు. కుమారుడి మృతిని చూసి తల్లి మరణించింది. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. ఈస్ట్ ప్రగతినగర్‌లోని నివాసి మెరుగు విజయ(73). ఆమె కుమారుడు మెరుగు శ్రీధర్ గౌడ్(48). శ్రీధర్ వ్యాపారి. అతడి భార్య శైలజ. పిల్లలు శ్రీకర్ ఇంటర్, శ్రీజ తొమ్మిదో తరగతి, శ్రీరాం నాలుగో తరగతి చదువుతున్నారు. భార్యాభర్తల మధ్య తగాదాలు వచ్చాయి. దీంతో శ్రీధర్ భార్య శైలజ మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం కేసు కోర్టు పరిధిలో ఉంది. శైలజ కాప్రాలో ఉంటుంది. శ్రీధర్ గౌడ్ వద్ద శ్రీకర్, శ్రీజ ఉంటూ.. చదువుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. మంగళవారం రాత్రి శ్రీధర్ కూతురు శ్రీజ భోజనం చేసిన తర్వాత బుధవారం ఉదయం ఆరు గంటలకు లేపమని నానమ్మ విజయకు చెప్పింది. గడియారంలో ఆరున్నరకు అల్లారం పెట్టుకుని పడుకుంది. ఉదయం ఆరున్నర గంటలకు అల్లారం రాగానే.. ఆత్రుతగా లేచి నానమ్మ నన్ను నిద్రనుంచి లేపలేదంటూ.. లేచిన వెంటనే తండ్రి శ్రీధర్ గౌడ్ బెడ్‌రూంలోకి వెళ్లి చూసింది. అప్పటికే తండ్రి ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. నానమ్మ కూడా అదే గదిలో కింద రక్తం మడుగులో పడి ఉంది. ఆందోళన చెందిన శ్రీజ వేసిన కేకలతో ఒక్కసారిగా అందరు ఉలిక్కి పడ్డారు. స్థానికులు వచ్చి పోలీసులకు సమచారమిచ్చారు. అయితే, కోర్టు కేసు పూర్వాపరాల నేపథ్యంలోనే ఆందోళనకు గురైన శ్రీధర్ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. కొడుకు ఆత్మహత్య చేసుకున్న దృశ్యం చూసిన తల్లి విజయ.. ఒక్కసారిగా కుప్పకూలి పోయి ఉంటుందని భావిస్తున్నారు. పోస్టుమార్టంలో విజయ మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. భార్య శైలజ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ మార్చురీకి తరలించారు.

జూబ్లీహిల్స్ రోడ్ నం. 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధ్వంసమైన కార్లు

జూబ్లీహిల్స్‌లో కారు బీభత్సం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 28: మితిమీరిన వేగంతో వెళ్తున్న ఓ కారు జూబ్లీహిల్స్‌లో బీభత్సం సృష్టించింది. ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. మలక్‌పేట ప్రాంతానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి(17), తన స్నేహితుడు(17)తో కలిసి కారులో బుధవారం ఉదయం పదిన్నర గంటల సమయంలో జూబ్లీహిల్స్ రోడ్ నం. 1 నుంచి దుర్గం చెరువు వైపు వెళ్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నం. 45లోని బ్రిడ్జి సమీపంలోకి రాగానే అతివేగంతో ఉన్న కారు అదుపుతప్పి కుడివైపు డివైడర్‌ను ఢీకొట్టి గాల్లోకి ఎగిరింది. అదే సమయంలో మాదాపూర్ వైపు నుంచి వెళ